


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, సెప్టెంబరు 6, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## చైనాతో.. దోస్తీయా?

### భారత్, రష్యాపై ట్రంప్ రుసరుసలు

డ్రాగన్ దుష్ట కౌగిలికి దాసోహం అయ్యాయంటూ భగ్గు

కొత్త పొత్తులు ఎంతకాలమో చూద్దామంటూ సవాళ్లు

ఎస్‌సీఓ ఫొటో షేర్‌చేస్తూ నిష్టూరాలు

ట్రంప్‌నకు దీటుగా బదులిస్తున్న రష్యా, చైనా

విక్టరీ పరేడ్ వేదికగా చైనా బలప్రదర్శన

ఉక్రెయిన్‌లోకి వచ్చే ఏ దేశమైనా మా శత్రువే: పుతిన్




న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులు.. ధీటుగా చైనా, రష్యా సవాళ్లతో ప్రపంచం ఉద్రిక్తంగా మారుతోంది. మధ్యేమార్గం అనేది మాయమై.. ప్రపంచం రెండు ముక్కలుగా చీలుతోంది. అమెరికా బెదిరింపులకు గురైనవారిని తాను కాపాడుతాను అన్నట్లుగా చైనా తన సైనిక బలాన్ని ప్రదర్శించటంతో రెండు ప్రపంచ మహాశక్తులు యుద్ధానికి ఎదురెదురుగా నిలబడినట్లయ్యింది. ఈ అసాధారణ పరిణామానికి ఈసారి భారత్ కేంద్ర బిందువుగా, బాధితురాలిగా మారుతు న్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చైనాలో నిర్వహించిన షాంఘై సహకార సమాఖ్య (ఎస్‌సీఓ) సమావేశంలో కనిపించిన ఒకే ఒక్క దృశ్యం ఇప్పుడు ప్రపంచ దృక్పథాన్ని మార్చివేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాను లొంగదీసుకునేందుకు భారత్‌ను వాడుకోవాలని



## ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం



## బిసి రిజర్వేషన్ల తరువాతే స్థానిక సమరం

### టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

హైదరాబాద్: 'సిఎం రేవంత్‌రెడ్డే మ ళ్లీ ముఖ్యమంత్రి అవుతారు..' అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే ఎమ్మెల్యేలు కోరుకుంటేనే అని ఆయన చిన్న ట్విస్ట్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ పలు విషయాలు చెప్పారు. మా జోడి బాగుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే వచ్చే

(మిగతా 2వ పేజీలో)

# విద్యా రంగాన్ని సంస్కరిద్దాం

ప్రైవేటుకు మించి ప్రభుత్వ స్కూళ్లు రాణించాలి

ప్రక్షాళన కోసమే విద్యాశాఖను నేను తీసుకున్నా

తెలంగాణకు ప్రత్యేక విద్యా విధానం కోసం కమిటీ వేశాం

టీచర్లు బాగా పనిచేస్తే నేను మళ్లీ సీఎం అవుతా

విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు

గురుపూజోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: విద్యారంగాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని, దీని కోసం ప్రతి ఒక్కరూ కలిసి నడవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి సరికొత్త విద్యా విధానం రూపొందించేందుకే ప్రత్యేక అధ్యయన కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ రంగానికి మించిన నాణ్యతతో ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలని కోరారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు. గత పదేళ్లలో విద్యాశాఖ నిర్వీర్యమైందని, చారిత్రక ప్రాధాన్యత గల ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే దశకు చేరి ందన్నారు. విద్యా శాఖను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యా విధానంలో సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిం చాలన్న ఉద్దేశంతోనే దానిని తన వద్ద ఉంచుకున్నానని సీఎం తెలిపారు. దీనిపై కొంతమంది చేస్తున్న విమర్శలు అర్థం లేనివని కొట్టిపారేశారు. పదేళ్లుగా ఈ శాఖ అస్తవ్యస్తమైందని విమర్శించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్సిటీలను నీరుగార్చారని ఆరో పించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే టీచర్ల బదిలీలు, 55 రోజుల్లోనే 11 వేల మంది టీచర్ల నియామకాలు చేపట్టామని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని పల్లెలకు తీసుకెళ్లిన ఘనత టీచర్లదేనని సీఎం అన్నారు. 'ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి విద్యాభివృద్ధే కారణం. నాలోనూ

(మిగతా 2వ పేజీలో)

## ధన, భూదాహంతో ధరణిని తీసుకొచ్చారు

### ::: సిఎం రేవంత్



## బిఆర్ఎస్ పార్టీకి అధినేత కెసిఆరే సుప్రీం

### ::: మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీకి అధినేత కెసిఆరే సుప్రీం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని, సొంత నిర్ణయాలు ఉండబోవని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కెసిఆర్ నేర్పించారని చె ప్పారు. లండన్ పర్యటనలో భాగంగా బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ నే తలు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంతోపాటు, ప్రవాస బిఆర్ఎస్ నేతలతో హరీష్‌రావు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి ఆటుపోట్లు కొత్తేమి కాదని అన్నారు. కేసులకు భయపడని చరిత్ర గులాబీ శ్రేణులదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎప్పటికైనా సుప్రీం కేసీఆరేనని తెలిపారు. రాష్ట్రంలో పాలనను

(మిగతా 2వ పేజీలో)

# నిమజ్జనానికి వేళాయే!

హైదరాబాద్‌లో 30వేల మంది సిబ్బందితో బందోబస్తు

లక్షలాదిగా తరలిరానున్న భక్తులు

ఖైరతాబాద్ గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు.. ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్:మునుపెన్నడూలేని విధంగా గ్రేటర్ హైదరాబాద్‌లో గణనాథుల నిమజ్జనానికి జీహెచ్‌ఎంసీ భారీ ఏర్పాట్లు చేసింది. పర్యావరణ హితంగా ఈ నిమజ్జన కార్యక్రమం జరిగేలా జీహెచ్‌ఎంసీ, పోలీస్, జలమండలి, హె చ్ఎండిఏ, విద్యుత్, పర్యావరణ శాఖలతో పాటు వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో సర్వం సిద్ధం చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం 9 ప్రధాన చెరువులు, 74 కృత్రిమ నిమజ్జన కొలనుల వద్ద 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లను జీహెచ్ఎంసి అందుబాటులోకి తెచ్చింది. హుస్సేన్ సాగర్ పరిసరాల్లోనే 40 క్రేన్ల ను ఏర్పాటు చేసింది. ఇందులో 11 భారీ క్రేన్లు ఉ న్నాయి. పెద్ద విగ్రహాల నిమజ్జనం వేగంగా, సురక్షితంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వినాయక నిమజ్జనంలో భాగంగా భక్తు లు విగ్రహాలను ఊరేగించేందుకు 303.3 కిలోమీటర్ల మార్గాన్ని గుర్తించింది. ఈ మార్గాల్లో 13 కంట్రోల్ రూమ్ లు, 160 గణేశ్ యాక్షన్ టీమ్‌లు నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తాయి. దాదాపు 40 గంటల పాటు జరిగే నిమజ్జనాన్ని ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షిస్తారు. ఖైరతాబాద్‌లోని విశ్వశాంతి మహాశక్తి గణపతి ని మజ్జనంపై ప్రభుత్వ



## బాన్సువాడలో పోచారం ఓడిపోవడం ఖాయం

### నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ : భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ, గతంలో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలోనూ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దీనికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు పరిపాలన చేతకావడం లేదని, అన్ని కార్యక్రమాలను అమలు చేయలేమని సిఎం నేరుగా చెప్పాలని అన్నారు. ఎర్రవల్లిలోని కెసిఆర్ నివాసంలో

(మిగతా 2వ పేజీలో)

# అమెరికా ఒత్తిడిని పట్టించుకోం..

రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తాం: తేల్చి చెప్పిన నిర్మలా సీతారామన్

రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తామని స్పష్టం చేసిన కేంద్రం

దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయన్న నిర్మల

ధర, రవాణా సౌకర్యాలే మాకు ముఖ్యమని వెల్లడి

ఓ ప్రైవేట్ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు



రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిళ్లకు భారత్ తలొగ్గే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం స్పష్టం చేశారు. కేవలం దేశ ప్రయోజనాలను, అవసరాలను దృష్టిలో ఉంచుకునే తమ నిర్ణయాలు ఉంటాయని ఆమె తేల్చిచెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తామని కుండబద్దలు కొట్టారు. ఒక ప్రైవేట్ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ, "విషయం రష్యా చమురు అయినా, మరేదైనా సరే మాకు ఏది అనుకూలంగా ఉంటే ఆ నిర్ణయమే తీసుకుంటాం. ముఖ్యంగా ధర, రవాణా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాం. విదేశీ మారక ద్రవ్యం భారీగా ముడిపడి ఉన్న చమురును ఎక్కడి నుంచి కొనాలనేది పూర్తిగా మా అవసరాలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మేము నిస్సందేహంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తాం" అని ఆమె వివరించారు. దేశ దిగుమతుల బిల్లులో అత్యధిక వాటా ముడి చమురుదేనని

(మిగతా 2వ పేజీలో)



## నరేంద్రమోడీ, బీజేపీ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 5 : కేంద్ర ప్రభుత్వం భారతీయులకు.. ముఖ్యంగా సామాన్యులకు శుభవార్త అందించింది. చాలా వరకు నిత్యావసర వస్తువులపై పన్ను రేట్లను భారీగా తగ్గించింది. జీఎస్టీ పాలక మండలి తీసుకున్న ఈ నిర్ణయం పై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా జగిత్యాల జిల్లా బిజెపి రాయికల్ మండల, పట్టణ, శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారపట్టణ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, నిత్యవసర వస్తువులపై, వ్యవసాయ రైతుల పనిముట్లపై జీఎస్టీ తగ్గిస్తూ, బీమా పాలసీలపై జిఎస్టి ఎత్తివేస్తూ తీసుకున్న నిర్ణయం హర్షినియమని ఎల్లప్పుడూ సామాన్యులకు అండగా భాజాపా ప్రభుత్వం నిలుస్తుందని వారు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణ మండల అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆకుల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ, కురుమ నారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి భూమేష్ సంజీవ్ ఉపాధ్యక్షులు కాదర్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, ఉడుత రవీందర్, సంకోజి మహేష్, ఎస్టి మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్, అల్లి నరసయ్య, మల్లేష్ యాదవ్, సతీష్, రాము, గంగరాజం, గంగాధర్ నాయక్, సతీష్, రైతు నాయకులు మహేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హౌసింగ్ బోర్డ్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 05:వాసవి క్లబ్ కాప్రా సర్కిల్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఫౌండర్ మెంబర్స్ పలువురుని సన్మానించారు.ఫౌండర్ మెంబర్స్,జిల్లా వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి లక్ష్మి దంపతులను,ఐత సత్యనారాయణ,శ్రీపాద కుమార్ సుధాకర్,వీరేశం లను సన్మానించారు.పలువురు పాత్రికేయు లను సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ టి.మల్లేశం, వై.శ్రీనివాస్, టి.సత్యనారాయణ, కే.సూర్య ప్రకాష్,బి. ఎన్.చంద్రశేఖర్,బి. వెంకట రమణ నాగబాబు, కె.రమణకుమార్, బాబురావు, వై.రజని సంపత్,క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 2012 సంవత్సరంలో స్థాపించిన కాప్రా క్లబ్ 13 సంవత్సరాలు నిరంతర సేవలందిస్తూ సమాజంలో ఒక మంచి పేరు ప్రఖ్యాతలు పొందింది.పేదవారికి నెలవారి పెన్షన్లు,స్కాలర్షిప్స్,మొక్కలు నాటే కార్యక్రమం,ఎన్నో సేవా కార్యక్రమాలను మూడు క్లబ్బులు నిర్వహిస్తున్నాయి.



## పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతి నిది సెప్టెంబర్ 5 : జగిత్యాల రాయికల్ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ తరపున మూడో వార్డు గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంటరీ సభ్యులు అరవింద్ ధర్మపురి మూడు లక్షల నిధులను ఎంపీ లార్డ్స్ నుంచి మంజూరు చేయ జరిగినది. ఇట్టి ప్రొసీడింగులు రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజలింగం గారికి అందజేయడం జరిగినది ఇట్టి సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ఆయనిర్మాణం కొరకై ఎంపీ గారికి విన్నవించగా వెంటనే స్పందించి మంజూరు చేయడం జరిగినది అందుకు వారికి రాయికల్ పట్టణ శాఖ తరపున మరియు మూడో వార్డులో గల ఆలయ కమిటీ ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బన్న సంజు కోణాలకు భూమేష్ బూత్ శక్తి కేంద్రం ఇంచార్జ్ సుంటి కీకర్ రాము విట్టల్ మధు బసవరాజ్ గణేష్ మాధవ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్తమిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కు ఘన సన్మానం

### మా సమస్యల పరిష్కారానికి కృషివలుడు జర్నలిస్ట్ గణేష్ సాగర్ : ఆలయ చైర్మన్ రాపర్తి రవీందర్ నాయి

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సామానగర్ లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్ కు ఘన సన్మానం ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాపర్తి రవీందర్ నాయి, కమోజీ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గడల రాజు మాట్లాడుతూ మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం నుంచి ఆలయ అభివృద్ధి వరకు తన కలం బలంతో మేము నిర్వహించే గణేష్ నవరాత్రులను, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను, నాహి బ్రాహ్మణ సేవా సంఘం నిర్వహించే కార్యక్రమాలను ప్రతిక్షణం వారి కార్యక్రమాలను, వారి సమస్యలను పరిష్కరించడానికి ఎన్నో పత్రిక ప్రకటనలు ప్రచురించి. మాకు అండగా నిలిచిన వార్త మిర్రర్ రిపోర్టర్ గణేష్ సాగర్ ను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి, కే రవి, గడ్డం సత్యనారాయణ, కే నరసింహ, గడల రాజు నాయి, కమోజీ శ్రీనివాస్, అక్కనపల్లి వీరయ్య, అశోక్, ఈశ్వర్, రమేష్, కొప్పుల రవి, లక్ష్మణ్, జీవన్, నర్సింగ్ పాల్గొన్నారు





# సిఐ మక్బూల్ జానీకి లడ్డు ప్రసాదాన్ని అందజేస్తున్న అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాస్



హైదరాబాద్, వార్త మిర్రర్ : హైదరాబాద్ నాగోల్ సాయినగర్ రోడ్ నెం 8 లో జరిగిన లడ్డు లాటరీలో పోలీస్ ఇన్స్పెక్టర్ గ్రూపు తరపున చింతలపాటి శ్రీనివాస్ వేసిన టికెట్ కు లడ్డు దక్కింది. ఈ సందర్భంగా రాచకొండ అడిషనల్ డీసీపీ శ్రీ కోటేశ్వరరావు మండపానికి విచ్చేసి నిర్వాహకుల తరపున స్వామి వారి లడ్డూను ఇన్స్పెక్టర్ల బృందం తరపున నాగోల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు శ్రీమతి తుమ్మల విజయలక్ష్మి, విజయవర్ధన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ రోజు ముస్లిం సోదరుల పండుగ రోజున ఈ ప్రసాదం తనకు దక్కడం అదృష్టం అని ఇన్స్పెక్టర్ జానీ తెలిపారు. జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులను డీసీపీ అభినందించారు. తదుపరి చైతన్యపురి ఇన్స్పెక్టర్ సైదులు మండపానికి విచ్చేసి స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి నిమజ్జనానికి సిద్ధం చేశారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనోత్సవం వేడుకలు నిర్వహించాలి

### మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్

### వేలంలో లడ్డూను దక్కించుకున్న మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిత యాదవ్



బాలాపూర్, వార్త మిర్రర్ : భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జోత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ... తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథుడి నిమజ్జనోత్సవం నిర్వాహకులు పోలీసులు సూచించిన మార్గంలో, అన్ని జాగ్రత్తలను తీసుకొని వేడుకలను నిర్వహించాలని సూచించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలో వెంకట సాయి ఎన్ క్లేవ్ లో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ చేతిలో లడ్డూ ను వేలం వేయగా జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ అత్యధికంగా రూ/- 1,35,000/- లకు పాట పాడి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , ఎనుగుల శివ కూమార్ యాదవ్, కాలని వాసులు పాల్గొన్నారు.





## నాగోల్ లోని 63 ఫీట్ల మహా మట్టి గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ వారి మిత్ర బృందం



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : నాగోల్ లో ఏర్పాటు చేసిన 63 ఫీట్ల మట్టి గణనాథుడి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, నేచర్ నివాస్ డెవలపర్స్ సీ.ఎండి సికీలమెట్ల శ్రీహరి, బాల నరసింహ, తదితరులు నాగోల్ లోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు 63 ఫీట్ల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేయడం హర్షణయం అన్నారు, పర్యావరణం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఒక మహా గణపతి విగ్రహాన్ని 63 ఫీట్ల మట్టితో చేసి ప్రజల్లో పర్యావరణ చైతన్యం తేవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు, సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యువత సమిష్టి కృషితో చేస్తేనే ఇంత ఘనంగా నవరాత్రులు జరుగుతాయని యువతని కొనియాడారు,





## బుల్లెట్ యూత్ ఘననాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ చంద్రబాబు, ఎస్ ఐ అనిల్ కుమార్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బుల్లెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మహాగణపతి కి బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాద వితరణకార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్ ఐ అనిల్ కుమార్ గణనాథుని పూజలో పాల్గొని అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ ప్రజలు మరియు బుల్లెట్ యూత్ సబ్యులు మహిళలు చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు



## యువశక్తి యూత్ క్లబ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 5.... గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 42వ సంవత్సర వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వివిధ పూజా కార్యక్రమాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



## పి ఎస్ సి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీని కలిసిన శ్రీరామ్ నగర్ గర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ఉన్న సమస్యలను తెలియజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించి త్వరలోనే పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేస్తారని ఎమ్మెల్యే గారు తెలిపారని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల శివకుమార్ తెలిపారు. గాంధీ గారికి అభిమానంతో శివకుమార్ పెయింటింగ్ ఫోటోను బౌకరించడం జరిగింది . ప్రెసిడెంట్ కే. శివ కుమార్,అసోసియేషన్ సభ్యులు టీవీ రమణ, ప్రసాద్ రావు, డాక్టర్. మల్లేష్, శ్రీనివాస్,పుల్లయ్య, ఈశ్వరయ్య, రంగనాయకులు, రఫీ, రత్నరాజు, రంగారెడ్డి,ధనుజయ్,శ్రీరాంనగర్ యూత్ సభ్యులు కార్తీక్ శ్రీనివాస్, వీరన్న,వెంకటేష్,శివ,నిఖిల్, యూత్ సభ్యులు పాల్గొన్నారు,



## మక్తా హనుమాన్ యూత్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేట్ లోని హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద గురు వారం సాయంత్రం నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు 2,50,000 లకు దక్కించుకోగా రెండవ లడ్డూ ను 1,32,000 లకు సారా జీవన్, సంతోష్ లు వారి మాతృమూర్తి సారా నవనీత వారి కుటుంబ సభ్యులు వేలం పాట లో పాల్గొని స్వామి వారి లడ్డూ ను చేజిక్కించు కొన్నారు. 1983 నుండి అనవాయితీ గా ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే స్వామి వారి మెడలో వేసిన కండువా, పట్టు పంచే, కలశం ను పి. రాజేష్ గౌడ్ 15,100 కు వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.



## విఘ్నేశ్వరుని విశేష పూజలో పాల్గొన్న... కైతాపురం జితేందర్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా , హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ , ఓల్డ్ హఫీజ్ పేట్ , జనప్రియ అపార్ట్మెంట్ , హుడా కాలనీ , గంగారం , ప్రకాశ్ నగర్ లోనీ గణనాధుని మండపాలనుబీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్ సందర్శించి , స్వామివారిని దర్శించుకోనీ , అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని ,వినాయకుని ఆశీస్సులు అందరికీ కలగాలి అని కోరుకున్నారు.




## జీఎస్టీ తగ్గింపుతో ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ ఆర్ బి ఆర్ అపార్ట్మెంట్స్ వద్ద జీఎస్టీ నీ తగ్గిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలకు స్వాగతిస్తూ శుక్రవారంరోజు బిజెపి మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి ఏర్పాటు చేసి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఓబీసీ అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, జిల్లా సెక్రెటరీ మాణిక్ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్ సీనియర్ నాయకులు కుమారస్వామి, టి.రవిగౌడ్ గుండె గణేష్ ముదిరాజ్, పారినంది నాగులు, కె. ప్రభాకర్ రావు ప్రభాకర్ డివిజన్ ఉపాధ్యక్షులు సి.అంజయ్య, కె శివరాజ్ డివిజన్ జనరల్ సెక్రెటరీ లు జె. శ్రీను, కె.ప్రసాద్ బీజేవైఎం అధ్యక్షులు మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవశివ, జె.రాము, టీ.డేవిడ్ సిద్దు, వెంకట్, మహేష్, చోటు రామ్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను మరిచిన ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

### ఊర్కొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఎమ్మెల్యే ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేను గెలిస్తే మూడు నెలల్లోనే మాదారం నుండి రాచాలపల్లి వరకు రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చినది మీరు కాదా అని బిజెపి కోరుకొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రెండు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్ లో భాగంగా మాదారం నుంచి ఊర్కొండ మండల కేంద్రానికి రోడ్డును నేను గెలిచిన మూడు నెలల్లో వేయిస్తా అనిఇచ్చిన హామీని మరిచిపోయి ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచిపోయిన సందర్భంగా ఊర్కొండ మండలానికి వెళ్లే ప్రజల ఇబ్బందులని దృష్టిలో పెట్టుకొని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి నిస్వార్థంతో ప్రజల కోసం ఆయన పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్రలో మండల ప్రజలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనగా అది చూసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తట్టుకోలేక ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మీద అవాకులు చేవాకులు



చేస్తున్నారుమీకు చేతనైతే రోడ్డు వేయించండి. లేదా లేదంటే తప్పుకోండి, పాలమూరు ఎంపీ డీకే.అరుణ సహకారంతో రోడ్డు మీద నిర్మిస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కు ఘన సన్మానం

### మా సమస్యల పరిష్కారానికి కృషివలుడు జర్నలిస్ట్ గణేష్ సాగర్

### ఆలయ చైర్మన్ రాపర్తి రవీందర్ నాయి

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సామానగర్ లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్ కు ఘన సన్మానం ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాపర్తి రవీందర్ నాయి, కమోజీ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గడల రాజు మాట్లాడుతూ మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం నుంచి ఆలయ అభివృద్ధి వరకు తన కలం బలంతో మేము నిర్వహించే గణేష్ నవరాత్రులను, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను, నాహి బ్రాహ్మణ సేవా సంఘం నిర్వహించే కార్యక్రమాలను ప్రతిక్షణం వారి కార్యక్రమాలను, వారి సమస్యలను పరిష్కరించడానికి ఎన్నో పత్రిక ప్రకటనలు ప్రచురించి. మాకు అండగా నిలిచిన వార్త మిర్రర్ రిపోర్టర్ గణేష్ సాగర్ ను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలోరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి, కే రవి, గడ్డం సత్యనారాయణ, కే నరసింహ, గడల రాజు



నాయి, కమోజీ శ్రీనివాస్, అక్కపల్లి వీరయ్య, అశోక్, ఈశ్వర్, రమేష్, కొప్పుల రవి, లక్ష్మణ్, జీవన్, నర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.



## గల్లీ క గణేష్ ఉత్సవ కమిటీ గణనాథుడి లడ్డు వేలం పాట 210000.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక నవరాత్రి పూజలు.ఇందులో భాగంగా గురువారం రాత్రి జరిగిన లడ్డు వేలంపాటలో గణేశుని లడ్డూ భారీ ధర పలికింధి. మొదటి లడ్డు గుంటి యాదగిరి సాగర్ 210000 దక్కించుకోగా రెండవ లడ్డు దయాకర్ సాగర్ 108000 కి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డును వారికి అందచేసి అభినందనలు తెలిపారు.అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని, విఘ్న వినాయకు స్వామి కి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



## పంజుగుల గ్రామంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

కల్వకుర్తి సెప్టెంబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని జరుపుకుని మిలాద్ ఉన్ నబి వేడుకలను శుక్రవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో జామా మజీద్ లో పీఠాధిపతుల, పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా, బాణసంచారాలతో, శాంతియుత ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చిన్నారులు పెద్దలు కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక లేబర్ అడ్డా వద్ద అన్నదాన కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 5 ...తార్నాక సెంటెన్స్ స్కూల్ పక్కన లేబర్ అడ్డా వద్ద వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆటో యూనియన్ నాయకులు, బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అనిత, అనూష , బిజెపి తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, రజక సంఘం నాయకులు కొన్నే సంపత్, కిరణ్ గౌడ్ రాజనర్సింహ, మోర్చా నాయకులు మణికంఠ, మురళి టెంపుల్ సాయి, నరేష్, శ్రీను ఆర్ట్స్ , లేబర్ అడ్డ నాయకులు ఆటో మల్లయ్య, వెంకన్న, నరేష్, లక్ష్మణ్ స్వామి, సందీప్ నాయకులు పాల్గొన్నారు.



## సామానగర్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వస్త్రాల వేలం పాటలో పాల్గొన్న మహిళలు

### ఆధ్యాత్మిక భావనతో భక్తిశ్రద్ధలతో వేలంపాటలో పాల్గొన్న మహిళలు

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సామనగర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలోనీ అమ్మవారి చీరల పాట నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి, కమోజీ శ్రీనివాస్ ,గడ్డం సత్యనారాయణ, గడల రాజు నాయి,నరసింహ, పలువురు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చీరల వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి చీరలను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి అరుణ, సావిత్రమ్మ, ఇందిరా, మహేశ్వరి, లక్ష్మి, పుష్పలత, జ్యోతి, జయంతి, లావణ్య, అరుణ, తదితరులు పాల్గొని అమ్మవారి చీరలు సొంతం చేసుకున్నారు



## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు బండారి విజయలక్ష్మి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 5.... సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు, బిజెపి నాయకురాలు బండారి విజయలక్ష్మి హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వహకులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనకట్ల హరి, అంబాల రాజేశ్వరరావు, గర్ష మోహన్, ఆకుల సాయి, నికిత్,ఆకుల భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 5..... తార్నాక లోని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ పూజ అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొట్టం వినోద భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, బిజెపి రాష్ట్ర నాయకురాలు బండా కార్తీక్ రెడ్డి హాజరై గణపతికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ శివారెడ్డి, చావ రమాప్రసాద్, హయం ప్రసాద్ రెడ్డి, అనూష, అనిత, వీరన్న, రాజకుమార్, కృష్ణ గౌడ్, చిన్ని కృష్ణ, ఎట్ల శ్రీనివాస, అర్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది...గురు దేవో భవ

## మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 5

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని ఆ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 మంది ఉపాధ్యాయులను సాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. భారతరత్న అవార్డు గ్రహీత,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని అలాంటి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు. తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు



కొత్తపెల్లి రంజిత్, డిసి బత్తిని భూమయ్య, కోశాధికారి బెక్కెం తిరుపతి, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, ఆడెపు రాంప్రసాద్, ఎర్ర సుమన్, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, ఉపాధ్యాయులు కుంభాల శ్రీనివాస్, రాపర్తి నర్సయ్య, కడకుంట్ల అభయ్ రాజ్, బెజ్జంకి హరికృష్ణ, ఆడెపు సుజాత, మచ్చ చంద్రకళ, ధ్యావన పెల్లి సురేందర్, పుర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వనస్థలిపురం సామ నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఒడిబియ్యం వనభోజనాల మహోత్సవం

### శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పట్టు వస్త్రాల వేలంపాటలో పాల్గొన్న మహిళలు

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం సామానగర్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ ఒడి బియ్యం వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్, నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ రేణుక అమ్మవారి చీరల వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న మహిళలు అమ్మవారి చీరలను పోటీపడి సొంతం చేసుకున్న మహిళలు, అనంతరం వనభోజనాల కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మొక్కజనం ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి, కే రవి, గడ్డం సత్యనారాయణ, కే నరసింహ, గడల రాజు నాయి, కమోజీ శ్రీనివాస్, అక్కనపల్లి వీరయ్య, అశోక్, ఈశ్వర్, రమేష్, కొప్పుల రవి, లక్ష్మణ్, జీవన్, నర్సింగ్,



# శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూని 56 వేలకు వేలం పాటలో దక్కించుకున్న పంపాటి రాజేంద్రరావు

ఎల్బీనగర్, 5 సెప్టెంబర్: గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమంలో కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. సాహెబ్ నగర్ చౌరస్తాలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటను ఏర్పాటు చేశారు. పోటా పోటీగా జరిగిన లడ్డు వేలం పాటలో గణనాథుని లడ్డును 56 వేల రూపాయలకు పంపాటి రాజేంద్ర రావు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుడి లడ్డను కైవసం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని రాజేంద్ర రావు వెల్లడించారు.శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని గణేష్ నవరాత్రులు ఘనంగా తొమ్మిది రోజులు పూర్తి చేసుకొని స్వామివారికి శోభాయాత్రలో పాల్గొన్న ప్రతి కమిటీ సభ్యులకు భక్తులకు, మహిళా అక్కలకు, చెల్లెళ్లకు అన్నలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని, అందరి సహాయ సహకారాలతో గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహించడం జరిగిందని శ్రీ ఉమా నాగలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్, శివ భక్తులు ముద్ద సతీష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 5 : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడి చేరారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం తో పాటు మండలం లోని కిష్టంపేట, అల్లీపూర్ అనేక గ్రామల లో గణేశ నిమజ్జన కార్యక్రమాలు ఉత్సవ విగ్రహ కమిటీలు భారీ ఎత్తున చేపట్టాయి. శుక్రవారం రోజున రాయికల్ పట్టణంలోని అనేక ప్రాంతాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో డప్పు వాయిద్యాలతో రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గణేశ నిమజ్జనంలో పాల్గొన్నారు. అనేక మండపాల వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు నృత్య పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. స్వామివారి నిమజ్జనం సందర్భంగా కోలాటం, చెక్కభజన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రతిష్ఠాత్మక ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో సత్తా చాటిన ఉస్మానియా విశ్వవిద్యాలయం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 5.... దేశంలోని ఉన్నత విద్యా సంస్థల ప్రమాణాలు, పనితీరుకు గీటురాయిగా కేంద్ర విద్యాశాఖ ఏటా ఇచ్చే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఐ) జాబితా–2025లో రాష్ట్రం నుంచి ఉత్తమర్యాంకులు కైవసం చేసుకుంది ఉస్మానియా విశ్వవిద్యాలయం. గతంతో పోల్చితే ర్యాంకు ల్లో గణనీయమైన పురోగతి కనబరుస్తూ జాతీయస్థాయిలో 53వ స్థానంలో నిలిచింది. 2024లో 73వ స్థానం నుంచి ఏడాదిలోనే 17 స్థానాలు ఎగబాకింది. కొంతకాలంగా పరిశోధనలపై వర్సిటీ వ్యూహాత్మకంగా పెడుతున్న శ్రద్ధ, ప్రయత్నాలకు ప్రతి ఫలంగా ఈ గౌరవాన్ని అందుకుంది. విశ్వవిద్యాలయాల విభాగంలో 2024లో ఉన్న 43వ స్థానం నుంచి 13స్థానాలు మెరుగుపరుచుకుని 30వ ర్యాంకు సాధించింది. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని విశ్వవిద్యాలయాల విభాగంలో దేశంలో ఓయూ 7వ స్థానంలో నిలిచిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా స్పందించిన ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం... మెరుగైన ఓయూ ర్యాంకులు సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. వర్సిటీకి లభించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులపై హర్షం వ్యక్తం చేస్తూ... భవిష్యత్తులో ఓయూ ను అన్ని రంగాల్లో మరింత మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు.పరిశోధనల్లో సాధిస్తోన్న స్థిరమైన ఫలితాలు, పురోగతి కారణంగానే ఈ ర్యాంకులు సాధ్యమయ్యాయని తెలిపారు. విశ్వవిద్యాలయ అధ్యాపక వర్గం చేస్తున్న కృషి, శ్రమకు ఈ ఫలితాలే సాక్ష్యమన్నారు. వారి పరిశ్రమ కారణంగానే సైటేషన్లు 15,000 నుంచి 90,000కు పెరిగాయన్నారు. వర్సిటీ హెచ్ ఇండెక్స్ కూడా 121కి చేరిందని తెలి పారు. గూగుల్ స్కాలర్, విద్వాన్ వంటి ఇతర పరిశోధన ప్రమాణాల్లో మెరుగుదల కోసం దృష్టి పెట్టడం, పరిశోధకులు, అధ్యాపకుల్ని ఆ దిశగా వర్సిటీ ప్రోత్సహించడం ద్వారానే ఇది సాధ్య మైందన్నారు. సంబంధిత అన్ని విషయాల్లో అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర విద్యా మంత్రిత్వ శాఖ అధికారులకు, కళాశాల విద్యాశాఖ అధికారులకు ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్ఫూర్తి, పట్టుదల, శ్రమను ఇలానే కొనసాగిస్తూ రానున్న రోజుల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో మరింత ఉన్నతస్థానాల్లో నిలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్ఐఆర్ఎఫ్ జాబితాలో ఈ సానుకూల ఫలితాలు దేశీయంగా విద్య, పరిశోధన రంగాల్లో ఓయూ స్థానాన్ని సుస్థిరం చేస్తున్నా యని తెలిపారు.





## గణనాథుడికి ప్రత్యేక పూజలు....

## పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేర్లింగంపల్లి నియోజవర్గంలోని హాఫీజ్ పేట్ డివిజన్ లో ని కృష్ణ నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ, కృష్ణ కాలనీ, న్యూ హాఫీజపేట్ డివిజన్ లో గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కృష్ణ నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



## గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ..తీగల అనిత రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 05: మహేశ్వరం నియోజకవర్గంలోవినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అమీర్‌పేట్ గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ మరియు పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లామాజీ జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ .తీగల అనిత రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరి రాజు,మహేశ్వరం మండలం సేవాదళ్ అధ్యక్షులు చేపాంగి మల్లేష్ , మాజీ 5 వార్డ్ మెంబర్ సభ్యులు కడల భాస్కర్,గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు నింగుల బాలరాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు హైదాబాద్ రాజేందర్,మాణిక్యమ్మ గూడా మాజీ ఎంపీటీసీ,వడ్డే మోని దాసు,మరియు గ్రామ పెద్దలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు




## బప్పా యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటల విజేతలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ సాయి నాగర్ లో ని బప్పా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న ల డ్డూ ప్రసాదం లా వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను చౌదరి యాదవ్ 97,000/– లకు దక్కించుకోగా రెండవ లడ్డూ శమిలేట్ రామ స్వామి 35000/– ల కు దక్కించుకున్నారు. అఖిల శ్రీనివాస్ వారు కలశం చెంబును 35000/– లకు చేజిక్కించు కొన్నారు. ఈ సందర్భంగా బప్పా యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కిం చుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినం దనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

## గణేష్ నిమజ్జనంలో విషాదం ..

## ఎడమ కాల్వలో తండ్రీ కొడుకులు గల్లంతు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 5:– (వార్త మిర్రర్) వేములపల్లి మండలంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువలో స్నానానికి వెళ్లిన తండ్రి కొడుకు శుక్రవారం గల్లంతయ్యారు. అధికారులు నిషేధించిన ప్రదేశంలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వలోకి దిగిన తండ్రి కొడుకు.. నీటి ఉదృతకు ఇద్దరు గల్లంతు.గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు. కమాండ్ కంట్రోల్ ద్వారా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అప్రమత్తం చేశారు.గల్లంతయిన వారు ఆగమొత్కూర్ కు చెందిన సాంబయ్య, శివసాయిగా గుర్తించారు.





## శుభోదయం కాలనీ లడ్డూ వేల మూడు లక్షలు


కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 05:చర్లపల్లి డివిజన్ శుభోదయ కాలనీ ఫేస్ –3లో కమిటీ వినాయకుని నవరాత్రులు పూజలు అందుకున్న గణపతి మహాప్రసాద మొదటి లడ్డును వేలం పాటలో పోటాపోటీగా పాల్గొని మణి శ్రీ ఇంజనీరింగ్ అమనగంటి శ్రీనివాస్ సతీమణి కవిత 3,00,116. దక్కించుకున్నారు.రెండవ లడ్డు వేలం పాటలో పోటీ పడి వానపల్లి విశ్వప్రసాద్ ప్రియా 1,19,116 దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తిగుళ్ల రాంచందర్ ఉపధ్యక్షులు సిద్దు,శ్రీరినివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బలగం మల్లేష్,కోశాధికారి కృష్ణ,బాలరాజ్,కార్యదర్శులు శ్రీకాంత్,బాను,నేత కమిటీ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## లయన్స్ కంటి ఆసుపత్రిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మిర్యాలగూడ సెప్టెంబర్ 5:–( వార్త మిర్రర్) మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు బాలాజీ నాయక్, బాలునాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకన్న నాయక్, రవి మరో 30 మంది ఉపాధ్యాయులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ కేఎన్. ప్రసాద్, కూట్ల రాంబాబు, డాక్టర్ జె.రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఎం.నాయుడు, సెక్రటరీ కె. రాంబాబు. ముక్కపాటి వెంకటేశ్వరరావు, యానగండ్ల లింగయ్య, కంచర్ల అనంతరెడ్డి, డాక్టర్ కొనతం కృష్ణారెడ్డి, ఉండా రామారావు, గుండా రాంబాబు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలు సాధ్యమేనా?



**మొన్న కేంద్ర హెూం శాఖామాత్యులు అమిత్ షా లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అదే జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 370 ప్రకరణం రద్దుచేసి దాని కింద పొందుపరిచిన జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హెూదాను తొలగించింది. ఆ సందర్భంగా ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆ ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉన్నాయి. ఆ తర్వాత అక్కడ ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించే దిశగా మొన్న రీ-ఆర్గనైజేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అంటే అక్కడ చట్టసభలను ఏర్పాటు చేయాలని ఆ బిల్లు ఉద్దేశం. అది హర్షణీయమైన చర్యగానే చూడాలి. అయితే ఆ బిల్లులో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కూడా ఎన్నికలు జరపాలన్న అంశాన్ని చేర్చడం చర్చనీయాంశమైంది.**

ఇక్కడ క్లుప్తంగా చరిత్ర గురించి చెప్పాలి. మనకు బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించినప్పుడు రాజవంశీకుల అధీనంలో ఉన్న సంస్థానాల విషయం ఏమీ తేల్చకుండా వారి ఇష్టానికి వదిలేసింది. అంటే ఈ సంస్థానాలు స్వతంత్రంగా ఉండవచ్చు లేదా భారత్‌లో కానీ పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నిజాం పాకిస్థాన్‌లో చేరాలనుకున్నాడు. అది చారిత్రక సత్యం. అలాగే జమ్మూకశ్మీర్ అనేది మహారాజ హరిసింగ్ ఆధీనంలో ఉన్నది స్వాతంత్ర్యం వచ్చేనాటికి. హరిసింగ్ స్వతంత్రంగానే ఉంటాను గానీ ఏ దేశంలోనూ చేరను అని తీర్మానించుకున్నారు. అయితే అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు తిరుగుబాటు చేశాయి హరిసింగ్‌కు వ్యతిరేకంగా. అప్పుడు ఆయన భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించాడు. భారత ప్రభుత్వం సహాయం కావాలంటే ఆయనను భారతదేశంలో చేరమని ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం.

ఆ సూచన మేరకు హరిసింగ్ భారతదేశ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం వంటి అంశాల మీద అధికారాలు భారత ప్రభుత్వానికి బదలాయించడం జరిగింది. అయితే ఆ రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చింది భారత ప్రభుత్వం. అక్కడ ఆ రాష్ట్రానికి చెందని భారతీయులు ఆస్తి కొనుగోలు చేసే అవకాశం లేదు. వారికొక రాజ్యాంగం, ఒక జెండా గట్రా ఉండేలా చేసింది ఆ ఒప్పందం కిందనే. క్రమేపీ జమ్మూకశ్మీర్ భారత భూ భాగంలో విడదీయరాని విధంగా కలిసిపోయింది. అయితే మహారాజు హరిసింగ్ మీద జరిగిన తిరుగుబాటు సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని కొంత భూ భాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది. అదే ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇది పాకిస్థాన్ ఆధీనంలో ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ, మనం మాత్రం అది భారత భూ భాగమే అని అంటున్నాం.

పాక్ ఆక్రమిత కశ్మీర్, భారత ఆధీనంలోని కశ్మీర్ భూ భాగాల మధ్య ఉన్నదాన్ని వాస్తవ ఆధీన రేఖగా పిలుస్తారు. ఆ వాస్తవ ఆధీనరేఖ దాటి మనం అటు వెళ్లం, వాళ్లు ఇటు రారు. ఆ రేఖను దాటి అవతలికి వెళ్లి పాకిస్థాన్ సైన్యానికి బందీగా చిక్కిన అభినందన్ వర్ధమాన్ అనే భారత వాయుసేన పైలెట్ పేరు నేడు ఎంతమందికి గుర్తుందో కానీ, ఆనాడు దేశం అంతా కూడా వర్ధమాన్ సురక్షితంగా స్వదేశం రావాలని ప్రార్థించారు. మన ప్రార్థనలు ఫలించి ఆయన క్షేమంగా తిరిగివచ్చారు. మళ్లీ చెక్కుచెదరని, మొక్కవోని స్థయిర్యంతో ఆయన వాయుసేన విధుల్లో చేరారు. యావత్ దేశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నది. ఈ రేఖకు అటూ ఇటు ఇరుసైన్యాలు మోహరించి ఉంటాయి.


కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం.. జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ సీట్ల పునర్విభజనతో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించారు. అది భారత భూభాగమే కావున అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామని కేంద్రం అంటున్నది. మన ఆధీనంలో లేని ప్రాంతంలో మనం ఎలా ఎన్నికలు జరుపుతామనేదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికలు జరుగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఎన్నికలు జరుపుతామని పార్లమెంటులో ప్రకటించటం ఇరుదేశాల మధ్య కొత్త వివాదాన్ని లేవనెత్తే ప్రయత్నంగా చూస్తున్నారు విశ్లేషకులు. మనకు హక్కున్నప్పటికీ మన ఆధీనంలో లేని దాన్ని తిరిగి పొందాలంటే దౌర్జన్యంగా లాక్కోవాలి. అలా చేస్తే అవతలి వారు ఊరుకోరు కదా? అందువల్లనే తగాదాలు వస్తుంటాయి. రెండు సైన్యాల మధ్య తగాదా అంటే యుద్ధమే అనుకోవాలి కదా! అణ్వాయుధాలు కలిగి యుద్ధం చేసిన చరిత్ర ఉన్న ఇరుదేశాల మధ్య ఘర్షణ అంటే అది రెండువైపులా అలజడి, ఆందోళన కలిగించే అంశం అనటంలో సందేహం లేదు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మహారాజు హరిసింగ్ రాజ్యంలోని అంతర్భాగమే. అది తిరుగుబాటు ద్వారా పాకిస్థాన్ ఆధీనంలో ఉందిగానీ హరిసింగ్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రాంతం మనదే అన్నది మన వాదన. వాదన ఎలా ఉన్నప్పటికీ వాస్తవంగా అది మన ఆధీనంలో లేదు. ప్రతిపాదిత అసెంబ్లీలో ఆ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించటం వరకు సరే. ఆ ప్రాంతం మనది కాబట్టి అక్కడ కొన్ని సీట్లు కేటాయించటం సమంజసమే. అట్లా చెయ్యకపోతే దానిమీద మనం హక్కును వదులుకున్నట్టుగానే భావించే ప్రమాదం ఉన్నది. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, ఆ సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు కేటాయించిన సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. అత్తారింటికి దారేదిలో సునందకు చెందిన షేర్లూ కుర్చీ అలాగే ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉంచినట్టు. ఏదో ఒకరోజు తిరిగి రాకపోతుందా అన్న ఆశ ఉంది అక్కడ. మనం కూడా సెంటిమెంటల్‌గా ఆ సీట్లను ఖాళీగా ఉంచటం వరకు ఓకే. మనది కాబట్టి మన ఆధీనంలో లేకపోయినా అక్కడికి పోయి ఎన్నికలు జరుపుతామనుకోవటంలో సెంటిమెంటల్ అంశం కాస్తా మెంటల్ అంశంగా మారి లేనిపోని అనర్థాలకు దారితీసే ప్రమాదం ఉన్న విషయాన్ని మనం మరువరాదు!

ఎందుకంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న భూ భాగంలో మనం ఏ విధంగా ఎన్నికలు జరుపుతాం?ఆ భూమి మనదే అనటం ఒక ఎత్తు. అక్కడికి పోవాలనుకోవటం మరో ఎత్తు. అక్కడికి పోయే అవకాశం లేకపోయినా అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామనటం ఉత్తర కుమార ప్రగల్భాలు అనుకోవాలి. ప్రగల్భాలతో సరిపెడితే సరే. అంతవరకూ ఏ ఇబ్బంది లేదు. కానీ పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సమయానికి ప్రభుత్వానికి సాధించామని చెప్పుకోవటానికి ఏ అంశమూ లేక ఏదో చేశామని చూయించుకోవటానికి ఏదైనా సాహసానికి దిగితే అది ఇరుదేశాల మధ్య తీవ్ర సమస్యగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఇదే విజ్ఞులను, విశ్లేషకులను, పరిశీలకులను భయపెడుతున్నది.

అంతర్గత విషయాలను విదేశీ వ్యవహారాలు ప్రభావితం చెయ్యటమనేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన తర్వాత మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఆ సంఘటన ప్రభావం చాలా ఉన్నది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని అపరకాళితో పోల్చింది యావత్ భారతదేశం. నేటి బీజేపీ ప్రభుత్వానికి ఇప్పటిదాకా అంశం ఏదీ లేదు ప్రజలకు చూయించుకోవటానికి.

బీజేపీకి ఉన్న అంశాలన్నీ అనుత్పాదక అంశాలే. అయోధ్యలో మందిర నిర్మాణం కానీ, నూతన పార్లమెంటు భవన నిర్మాణం కానీ, 370 అధికరణం రద్దు గానీ, చంద్రయాన్-3 విజయం కానీ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఉత్పాదక అంశాలు కావు. భావోద్వేగ అంశాలే కానీ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచామని చెప్పుకోవటానికి పనికొచ్చే అంశాలు కాదు. అటువంటి సందర్భాల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అంశం ఇది. అందుకే ప్రజాభిప్రాయం స్థిరంగా నిలిచి ప్రభుత్వ ఆలోచనకు బ్రేకు వేసేదిగా ఉండాలి. ఇరు దేశాల మధ్య ఇప్పుడున్న సమస్యలు చాలు. కొత్త సమస్యలు అవసరం లేదు. రెండువైపులా ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులు, పాకిస్థానీయులు ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారు. ఇద్దరి మధ్య సంబంధ బాంధవ్యాలను నెలకొల్పే ఉమ్మడి అంశాలు ఎన్నో ఉన్నాయి. వాటిని పెంపొందిద్దాం. సుహృద్భావ వాతావరణం కోరుకుందాం.



# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు ‘తమది కాని’ భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని ‘జింగు’ స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హరూకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %--% తన మాతృభాషలో ‘పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా’ ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. ‘ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో ‘సాహిత్యం’ లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?’ అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. ‘మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ’ ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన ‘హియర్ ద విండ్ సింగ్’ నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా ‘ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్’ నవలకు ‘పులిట్జర్’ గెలుచుకుంది. ‘నేమ్‌సేక్’తో మరింత పేరొచ్చింది. ఉన్నట్టుండి తన నలభై ఐదేళ్ల వయసులో ఇటాలియన్ లో రాయాలని నిర్ణయించుకుంది. కొత్త భాషలో రాయడంలో ఒక స్వేచ్ఛ ఉంది అంటారామె. ‘పర్ఫెక్టుగా ఉండనక్కరలేని స్వేచ్ఛ’. న్యూయార్క్‌లో కొన్ని ఇటాలియన్ పాఠాలు విన్న అనుభవం ఉంది. కానీ ఆ భాష కోసమే 2015లో ఆమె కుటుంబంతో సహా రోమ్‌కు వెళ్లి, కొన్నేళ్లు ఉండివచ్చింది. తర్వాత మూడు పుస్తకాలు ఇటాలియన్ లో వెలువరించింది. తర్వాత అవి ఆంగ్లంలోకి వచ్చాయి. సహజంగానే ఇటాలియన్ లో రాయడమేంటని చాలామందే ఆమెను ప్రశ్నించారు. ఒక్కొక్క పదం, వాక్యం ద్వారా వ్యక్తీకరణను కూడగట్టుకొని కొత్త లోకపు ద్వారంలోకి ప్రవేశించినట్టుగా అనుభూతి చెందానంటుంది. పాత, కొత్త ప్రపంచాల మధ్య అదొక సవాలు కూడా! ‘ఇటాలియన్ భాష నా జీవితాన్నేమీ మార్చలేదుబీ అది నాకు రెండో జీవితాన్ని ఇచ్చిందిబీ మరో అదనపు జీవితం’. తన అసంబద్ధ రచన ‘వెయిటింగ్ ఫర్ గోడో’ ద్వారా ఖ్యాతినొందిన శామ్యూల్ బెకెట్ పుట్టుకతో ఐరిష్‌వాడు అయినప్పటికీ ఫ్రెంచ్‌ను తన రచనాభాషగా ఎంచుకున్నాడు. దానికి ఆయన చెప్పిన కారణాలు సాధారణంగా రచయితలు కోరుకునే లక్షణాలకు పూర్తి విరుద్ధమైనవి. తన మాతృభాషకు దూరం కావడం అనేది, ఒక ముసుగును చింపుకోవడంతో సమానంగా చూశాడు. ఫ్రెంచ్‌లో (పరాయి భాష) మాత్రమే ఒక శైలి లేకుండా రాయడం సాధ్యమవుతుందన్నాడు. అలాగైతేనే తనకు తగిన వనరులు లేకుండా పోతాయన్నాడు. అందువల్లేనేమో, ఆయన ప్రసిద్ధ ‘మినిమలిస్ట్’ రచయిత కాగలిగాడు. వేర్వేరు కారణాల వల్ల తమ మాతృభాషలకు దూరమైన రచయితలు ఎందరో ఉన్నారు. పరిస్థితులు వారికి అలాంటి పరీక్ష పెట్టాయి. ఆ వేదన ఇక్కడ అప్రస్తుతం. కానీ భాష అనేదాన్ని ఒక అవరోధంగా పెట్టుకుని రాయాలనుకోవడం దానికదే ఒక సవాలు. ప్రాణవాయువును మరీ ఎక్కువగా పీల్చకుండా పొదుపుగా వాడుకుంటూ బతికే యోగసాధన లాంటిది అది.

# రైలు ప్రయాణం మెరుగుపడేదెప్పుడు?




**సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ.**

**భారతీయ ఆర్థికవ్యవస్థకు రైల్వే విభాగం జీవనాడి వంటిది. ఏటా రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన పెరగటం లేదు. ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. మెట్రో నగరాల్లో రైల్వే బ్రిడ్జిలు రద్దీగా ఉండి ప్లాట్‌ఫాం మొదలు నుంచి చివరి వరకు చేరుకునేందుకు కనీసం 15 నిమిషాలు పడుతున్నది. రద్దీ సమయాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం.**

సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. మూత్రశాలల్లో నీరు లేకపోవడం, భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రయాణికులు వాపోతుండటం గమనార్హం. బోగీల్లో అపరిశుభ్రత ప్రయాణికుల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఒకే రైలును పేరు మార్చి వివిధ రూట్లలో తిప్పడం వల్ల బోగీలను, టాయ్‌లెట్లను శుభ్రపరచడం, బెర్తులు, సీట్లు, చెడ ిపోయిన నల్లాలు, పైపుల మరమ్మతు చేసే సమయం కూడా ఉండటం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఒక్కోసారి ఎటువంటి ముందస్తు సూచనలు తెలపకుండా ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయడం లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యం తగ్గించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వారంలో మిగ్‌జాం తుఫాన్ వల్ల రైళ్లు రద్దుచేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రద్దుచేయడం మంచిదే, కానీ, తుపాన్ ప్రభావం లేని ఖాజీపేట, విజయవాడ జంక్షన్ల మధ్య ప్రతిరోజు నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కేంద్రంలోని పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారు కేవలం హామీలు, గ్యారంటీలకు పరిమితమయ్యారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించినవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన సొమ్ముతో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి. వయో వృద్ధులకు గతంలో ఇచ్చిన రాయతీలు పునరుద్ధరించాలి. కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్‌కు రాకెట్ పంపినప్పుడు అంతకన్నా తక్కువ ఖర్చుతో రైళ్ల సంఖ్య పెంచి స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, నూతన ప్యాసింజర్ రైళ్లు, బోగీల సంఖ్య పెంచవచ్చు. సుఖవంతమైన, ఎటువంటి అసౌకర్యం లేకుండా పరిశుభ్రమైన రైలు ప్రయాణం చేసినప్పుడే ‘స్వచ్ఛ రైల్- స్వచ్ఛ్ భారత్’ నినాదానికి సార్థకత ఏర్పడుతుంది. ఈ దిశగా రైల్వే అధికారులు దృష్టి సారించాలి.